ముగిసిన రాధాకిషన్‌రావు కస్టడీ

విచారణకు సహకరించలేదని పిటిషన్

మరో ఏడు రోజుల కస్టడీకి అప్పగించాలని వినతి

22 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

నాంపల్లి కోర్టులు, జూలై 18 (నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసిన కేసులో నిందితుడి రెండు రోజుల కస్టడీ గురువారంతో ముగిసింది. దీంతో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చారు. మరో ఏడు రోజుల పాటు పోలీసు కస్టడీని పొడిగించాలని అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. నిందితుడి తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేసిన తర్వాత కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నిందితుడిని 22వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీకి ఆదేశించారు. నిందితుడిని పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. కస్టడీ సమయంలో నిందితుడు తమకు సహకరించలేదని, మరో ఏడు రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని, నిందితుడి నుంచి పూర్తి వివరాలను సేకరించే అవకాశం ఉంటుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. క్రియ ఆరోగ్య సంస్థ గురించి ఫిర్యాదు దారుడిచ్చిన ఆరోపణలపై వివరాలను వెల్లడించేందుకు నిరాకరించాడన్నారు. 2018లో జరిగిన ఈ ఘటన గురించి ప్రస్తుతం తనకు గుర్తు లేదంటూ దాటవేశాడని పేర్కొన్నారు. విచారణ అధికారి అడిగిన అధిక శాతం ప్రశ్నలన్నింటికీ సమాధానం ఇవ్వలేదన్నారు. వేణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు పత్రం ప్రకారం అధికారులు వాటి వివరాల గురించి ప్రశ్నించగా.. నిందితుడు మౌనం పాటించారన్నారు. తదుపరి విచారణ కొనసాగించేందుకు తమ కస్టడీకి అప్పగించాలని కోర్టును కోరుతూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిటిషన్‌ను దాఖలు చేశారు.

ట్రోల్స్‌ను కట్టడి చేయండి

డీజీపీకి ఫిర్యాదు చేసిన 'మా' ప్రతినిధులు

డీజీపీ హామీపై హర్షం వ్యక్తం చేసిన ప్రతినిధి బృందం

జూబ్లీహిల్స్, జూలై 18: సోషల్ మీడియాలో సినిమా ఆర్టిస్టులపై జరిగే ట్రోలింగ్‌ను కట్టడి చేసేందుకు మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ (మా) నడుం బిగించింది. సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిలో ట్రోలింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ గురువారం 'మా' ప్రతినిధులు డీజీపీ జితేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్‌లోని స్పెషల్ సెల్ దీనిపై ఫోకస్ పెట్టి, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని గుర్తిస్తామని డీజీపీ హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ప్రతిదానికి హద్దులు ఉంటాయని, హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీస్ డిపార్ట్‌మెంట్ టాలీవుడ్‌ను సమన్వయం చేసుకుని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ డీజీపీ చెప్పినట్టు ప్రతినిధులు పేర్కొన్నారు. డీజీపీ హామీపై 'మా' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మా ప్రతినిధి రాజీవ్ కనకాల మీడియాతో మాట్లాడుతూ.. ట్రోల్స్ నవ్వుకునేలా ఉండాలి.. కించపరిచేలా కాదు.. బాధపెట్టేలా ఉండకూడదు.. చివరికి కుటుంబ సభ్యులపై కూడా ట్రోల్ చేయడం దారుణం.. ఇక మీదట నటీనటులపై.. వారి కుటుంబసభ్యులపై ట్రోల్స్ చేస్తే సహించేది లేదన్నారు. శివబాలాజీ మాట్లాడుతూ.. విచక్షణారహితంగా ట్రోల్స్ చేస్తున్న సుమారు 200 యూ ట్యూబ్ చానళ్ల వివరాలను డీజీపీకి ఇచ్చినట్టు తెలిపారు. దారుణమైన ట్రోల్స్‌కు పాల్పడే వారిని టెర్రరిస్టులుగా పరిగణిస్తామని, సైబర్ సెక్యూరిటీలోని ఒక స్పెషల్ వింగ్ ట్రోలర్స్‌పై నిఘా పెడుతుందని, చర్యలు తీవ్రంగా ఉంటాయని డీజీపీ హామీ ఇచ్చినట్టు చెప్పారు. శివకృష్ణ మాట్లాడుతూ.. మహిళా ఆర్టిస్టులు ఆ ట్రోలింగ్స్ వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది యూ ట్యూబ్ చానళ్ల నిర్వాహకులు డబ్బు సంపాదన కోసమే ఇలా చేస్తున్నారని ఆరోపించారు.

బస్టాండ్లలో బస్సుల రాకపోకల పరిశీలన

సిటీబ్యూరో, జూలై 18 (నమస్తే తెలంగాణ): బస్‌స్టాండ్ల వద్ద బస్సులు ఆగుతున్నాయా.? లేదా.? ప్రయాణికులు పరుగెత్తుకుంటూ బస్సు ఎక్కాల్సి వస్తుందా.? బస్సులు ఆపకుండా వెళ్తున్నారా.? వంటి అంశాలపై ఆర్టీసీ అధ్యయనం చేస్తున్నది. కీలక బస్టాపుల వద్ద పరిశీలన బృందం ఉండి.. అక్కడి పరిస్థితిని ఉన్నతాధికారులకు అందిస్తున్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగా సదరు డ్రైవర్‌పై చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పాటు ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను సైతం సూచిస్తున్నారు. ఎవరైనా బస్సులు ఆపకుండా వెళితే డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు తెలిపారు.

బార్ అండ్ రెస్టారెంట్ యజమానుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం ఇచ్చిన అసోసియేషన్ ప్రతినిధులు

సమస్యలు పరిష్కరించండి

మంత్రులను కోరిన బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రతినిధులు

తెలుగుయూనివర్సిటీ, జూలై 18: రాష్ట్రంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న వైన్ షాపులను క్రమబద్ధీకరించి, పర్మిట్ రూమ్‌లను తొలగించాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.దామోదర్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రాలు అందజేసినట్లు దామోదర్ గౌడ్ వెల్లడించారు. వైన్‌షాపులు నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసి తినుబండారాలు విక్రయిస్తూ నడుపుతున్నారని, దీనివల్ల లక్షల రూపాయలు వెచ్చించి బార్‌లను తెరిచిన తాము తీవ్రంగా నష్టపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాపుల నిబంధనలు 25, 26 ప్రకారం కేవలం వైన్ షాపులను మాత్రమే నిర్వహించాలన్నారు. అంతేకాకుండా.. వాటి మధ్య దూరం పాటించాలనే నిబంధనలు కూడా ఉన్నాయని, దీని వల్ల లైసెన్స్ దారులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. బార్ లైసెన్స్‌లను ఐదేండ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకునేలా వెసులుబాటు కల్పించాలని కోరారు. జిల్లాలలో దాబాల్లో లిక్కర్ అమ్మకాలు, బెల్ట్‌షాపులను నిర్మూలించాలని సూచించారు. మంత్రులను కలిసిన వారిలో అసోసియేషన్ సభ్యులు బాలరాజ్‌గౌడ్, విజయకుమార్‌గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్ గుప్తా, నరసింహగౌడ్, వెంకన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

భార్యను హత్య చేసిన భర్తకు జీవితఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూలై 18 (నమస్తే తెలంగాణ): వివాహమైన నాలుగు మాసాలకే భార్యను శారీరకంగా, మానసికంగా వేధించి హత్య చేసిన నిందితుడు ఎండీ నసీరుద్దీన్ (33)కు జీవితఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అదనపు పీపీ సి.రాము కథనం ప్రకారం.. జల్‌పల్లి గ్రామానికి చెందిన తహసీన్ సల్మా ప్రైవేటు ఉద్యోగి. అదే ప్రాంతానికి చెందిన నిందితుడు నసీరుద్దీన్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరికి పెద్దల సమక్షంలో వివాహమైంది. వివాహమైన నాలుగు నెలల నుంచే అదనపు కట్నం కోసం అత్తామామ, భర్త వేధించడం మొదలుపెట్టారు. 2016, సెప్టెంబర్ 23న అకారణంగా గొడవపడి.. సల్మా గొంతు నులిమి హత్య చేసిన భర్త పారిపోయాడు. మృతురాలి కుటుంబసభ్యులు పహడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. నిందితుడైన నసీరుద్దీన్‌తో పాటు అతడి తల్లిదండ్రులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. తదుపరి దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నసీరుద్దీన్‌కు శిక్ష విధిస్తూ.. అతడి తల్లిదండ్రులపై కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

జెన్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన రోబో

రక్షణ రంగంలో.. హైదరాబాద్

సిటీబ్యూరో, జూలై 18 (నమస్తే తెలంగాణ): రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానంతో అధునాతన సాంకేతికతో కూడిన ఆయుధ సంపత్తిని అందించడంలో హైదరాబాద్ దూసుకుపోతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్నతమైన ఆయుధాలను ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యవస్థకు అందించేలా ఎదుగుతోంది. ఇప్పటికే వందలాది ఉత్పత్తులు రక్షణ వ్యవస్థకు అందించిన హైదరాబాద్ ఖాతాలో మరో ప్రతిష్ఠాత్మక, అత్యంత కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత గన్ మెషనరీ రోబోను జెన్ టెక్నాలజీ సంస్థ డెవలప్ చేసింది. కౌంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైడార్ వంటి అధునాతన టెక్నాలజీతో కూడిన క్వాడ్రాపెడ్ రోబోను తీర్చిదిద్దారు. 3డీ మ్యాపులను రూపొందిస్తూ.. మిషన్ ప్లానింగ్, నావిగేషన్ ఆధారంగా శత్రు కుహరంలోకి చొచ్చుకుపోయేలా డెవలప్ చేశారు. ఇప్పటికే జెన్ టెక్నాలజీ 150కి పైగా రక్షణ రంగానికి చెందిన ఉత్పత్తులను డెవలప్ చేయగా.. అవి విస్తృతమైన ప్రాచుర్యంలోకి వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఉత్పత్తులను ఎగుమతి చేసే విధంగా మేకిన్ ఇండియా స్ఫూర్తితో అధునాతన ఆయుధ సంపత్తిని అందించడంలో కీలకంగా మారింది.

'ఎన్ఐఓఎస్' పరీక్షా కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ, జూలై 18: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్) హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్‌లో నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షలకు గుర్తింపు పొందిన విద్యా సంస్థల నుంచి పరీక్షా కేంద్రాలకు అనుమతి కోరుతున్నట్లు సంచాలకులు పరం ప్రీత్‌సింగ్ గురువారం తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అనుమతిచ్చే విద్యా సంస్థలు జూలై 31వ తేదీలోగా తమ వివరాలను తెలుపుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు www.examas.nios.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

రాచకొండ సీపీ సుధీర్‌బాబును కలిసిన ఆర్‌కే సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు

అవగాహన పెంచే కొత్త అంశాలను ఆలోచించండి: సీపీ

సిటీబ్యూరో, జూలై 18 (నమస్తే తెలంగాణ): కొత్తగా ఎన్నికైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌సీ) ప్రతినిధులు గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబును కలిశారు. వచ్చే సంవత్సరంలో ఏమి చేయాలి, ప్రణాళికలేంటీ.. అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌కేఎస్‌సీ చైర్మన్ అయిన సీపీ సుధీర్‌బాబు వారిని అభినందించారు. పాఠశాలల పిల్లలు, యువత భద్రత, సోషల్‌మీడియా దుర్వినియోగం, సైబర్‌మోసాలు, మహిళల భద్రత, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు.. వంటి అంశాలపై అవగాహన తీసుకొచ్చే కొత్త కార్యక్రమాలపై చర్చించి, ప్రతిపాదనలు తీసుకురావాలని సీపీ వారికి సూచించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రఘువీర్, మాజీ ప్రధాన కార్యదర్శి సతీశ్ వడ్లమాని, ప్రతినిధులు వాసుదేవ్‌రావు, రాధికానాథ్, శివప్రసాద్, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబర్ ప్రణీత్ హన్మంతుపై ఎన్డీపీఎస్ యాక్టు

నాంపల్లి కోర్టులు, జూలై 18 (నమస్తే తెలంగాణ): తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై అసభ్యకరమైన కామెంట్లు పోస్టు చేసిన యూట్యూబర్ ప్రణీత్ హన్మంతుపై నమోదైన కేసులతో పాటు ఎన్డీపీఎస్ యాక్టును (మత్తు పదార్థాల చట్టం-1985) కూడా సైబర్‌క్రైం పోలీసులు నమోదు చేశారు. నిందితుడి నుంచి సేకరించిన శాంపిల్స్‌లో మత్తు పదార్థం (గంజాయి) సేవించిన ఆనవాళ్లు ఉన్నట్టు అధికారులు రిపోర్టును సేకరించారు. నిందితుడిపై 67-బీ ఐటీ యాక్టు, పోక్సో యాక్టుతో పాటు 79, 294 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు కాగా.. తాజాగా ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక ఆధారంగా ఎన్డీపీఎస్ యాక్టును కూడా చేర్చారు. పోక్సో యాక్టు ప్రకారం ఈ కేసును ప్రత్యేక పోక్సో జిల్లా కోర్టుకు బదిలీ చేశారు. మూడు రోజుల కస్టడీకి అప్పగించాలని అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై నిందితుడి తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేశారు. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని నిందితుడి తరపు న్యాయవాది కోరడంతో.. విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తూ పోక్సో కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాఖలు చేసిన ఫోరెన్సిక్ రిపోర్టుతో పాటు ఎన్డీపీఎస్ యాక్టును జోడించినట్టు తెలిపిన పిటిషన్‌ను కోర్టు అంగీకరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న డల్లాస్ నాగేశ్వర్‌రావు, బుర్రా యువరాజ్, సాయి ఆదినారాయణ ఇంకా పరారీలో ఉన్నారు. డార్క్ కామెడీ ' పేరుతో ఓ తండ్రి- కూతురు వీడియోపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సినీ హీరోలు సాయిధరమ్ తేజ్, మంచు మనోజ్, విశ్వక్‌సేన్, కార్తికేయ, సుధీర్‌బాబు స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెసేజ్‌ల ద్వారా కోరడంతో ఈ కేసు పట్ల అందరు దృష్టి సారించారు.

మాయమాటలు చెప్పి.. నగదు దోచేసి..

వెంగళరావునగర్, జూలై 18: జైలులో ఉన్న కుటుంబ సభ్యులను విడిపిస్తానంటూ ఓ మహిళకు మాయమాటలు చెప్పిన మోసగాడు పెద్ద మొత్తంలో నగదు దోచుకున్నాడు. న్యాయం చేయాలంటూ బాధితురాలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆఫ్రీన్ సుల్తానా (22), నాగరాజు 2022లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ వివాహం ఇష్టం లేని కుటుంబ సభ్యులు నాగరాజును చంపేశారు. పోలీసులు సుల్తానా అన్న ముబీన్ అహ్మద్, మరిదిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. బాధితురాలికి యూసుఫ్ గూడలోని స్టేట్ హోంలో ఆశ్రయం కల్పించడంతో పాటు చిల్డ్రన్ హోంలోనే అకౌంటెంట్‌గా ప్రభుత్వం ఉద్యోగం కల్పించింది. అంతేకాక.. ప్రభుత్వం రూ.4,12,000 పరిహారం కూడా ఇచ్చింది. అయితే, ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న వారికి రంగారెడ్డి జిల్లా 7వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు శిక్ష విధించగా.. ప్రస్తుతం వారిని విడిపించేందుకు హోంలోనే పరిచయమైన నెమత్ అల్టారీ అలియాస్ ముజాహిద్‌తో బాధితురాలు ప్రయత్నాలు మొదలుపెట్టింది. మొదట సుల్తానా వద్ద నగదు లేకపోవడంతో భర్త నాగరాజు ఉంగరాన్ని ఇచ్చింది. ఆ తర్వాత ఏటీఎం కార్డ్ ఇవ్వడంతో పాటు.. ఫోన్ పే ద్వారా రూ.1,49,800 బదిలీ చేయించుకున్నాడు. ఆమె బ్యాంక్ ఖాతా నుంచి కూడా రూ.2,85,000 డ్రా చేసుకున్నట్లు బాధితురాలు గుర్తించింది. దీంతో బాధితురాలు సుల్తానా తన డబ్బు తనకు తిరిగి ఇవ్వాలని ముజాహిద్‌ను పలుమార్లు అడిగినా ఇవ్వకపోవడంతో ఇటీవల హోం ఇన్‌చార్జి సఫీయాకు ఆ విషయం చెప్పింది. ఆమె ముజాహిద్‌కు ఫోన్‌చేసి డబ్బు తిరిగి ఇవ్వాలని సూచించింది. రోజులు గడుస్తున్నా.. అతడి డబ్బులు ఇవ్వడంలేదు. ముజాహిద్ మోసం చేసి తన డబ్బును కాజేశాడన్న విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితురాలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం



★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME



★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-325763-All

PLOT FOR SALE



★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

PLOT FOR SALE

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

LAND FOR SALE

★మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

FLAT FOR SALE



★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

WANTED

jobs Apply Now!

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

★RTC 'X' రోడ్స్ అశోక్‌నగర్ బాయ్స్ హాస్టల్‌కి వంటమనుషులు & హౌస్‌కీపింగ్ స్త్రీ/పురుషులు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350. NT-326271

TO-LET

★Large 2BHK Furnished Flat for Rent with Hot Water & AC in Santhosh Nagar Colony, Saidabad, Hyd. Contact: 7286081430. NT-326036

BUILDING & CONSTRUCTION

★కేవలం 1,650/- లకే per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజినీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు, బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును... 9398162671. NT-326035

CHANGE OF NAME

★I, HRISHIKESH YADAV EDU (New Name), HRISHIKESH EDU (Old Name), R/o. H.No. 18-13-9/51/B, Rajiv Gandhi Nagar, Bandlaguda, Keshogiri, Hyderabad-500 005, T.S. have Changed My Name from HRISHIKESH EDU to HRISHIKESH YADAV EDU. NT-326167

CHANGE OF NAME

★I, NEKKALAPU BHARATHI, W/o. Nekkalapu Venkatesh Kumar Tilak, R/o. Flat No. 402, Murali Harmony, Santhi Nagar, 13th Road, Eluru (Rural), Industrial Estate, West Godavari, AP-534 007, hereby inform that My Original Name is NEKKALAPU BHARATHI (After Marriage) as per Aadhar & PAN CARD, where as in other Documents mentioned as BHARATHI VALLURUPALLI (Before Marriage). Both Names belong to me. NT-326272

★I, NANDYALA CHALAMA REDDY, S/o. Nandyala Narayana Reddy, R/o. H.No. 17-1-388/83, Duggirala Enclave, Lakshmi Nagar Colony, Saidabad, Hyderabad-500 059, Telangana. Changed My Name as NANDYALA CHALMA REDDY. NT-325764

★I, PONUGOTI NARASIMHA RAO, S/o. Ponugoti Anjal Rao, R/o. Plot No. 98, Indraprastha Colony, Hastinapuram, Ranga Reddy District-500 079, Telangana. Changed My Name as PONUGOTI NARSIMHA RAO. NT-325764

★I, DOVA VENKATA VARA PRASAD, S/o. Lakshmaiah Dova, R/o. H.No. 6-1-441/1, Srinivasa Nagar Colony, Ramagiri, Nalgonda-508 001, Telangana. Changed My Name as DOVA VARAPRASAD. NT-325764

★I, BRAJESH KUMAR, R/o. Flat No. 405, Aparna Residency, Maharshi Marg, Shilpa Park, Kondapur, have Changed My Minors Son's Name from VIMARSH RAJ to DEVASYA RAJ. NT-36391

★I, PARTH PRASHANTBHAI BAKSHI, S/o. Prashant Bakshi, R/o. H.No. 4F, Jain Silpa Cyber View, Diamond Hills, Gachibowli, Hyderabad-500 032, Telangana. Changed My Name as PARTH PRASHANT BAKSHI. NT-326201

LOST

★I, BESI CHANDERSHEKHAR RAO, S/o. Desi Lachana Rao, R/o. Plot No. 119, Chinna Kranthi Colony, Chengicherla, Boduppal Municipal Corporation, Medipally Mandal, Medchal Dist-92, have Lost My Original Passport No. P2271512. If anyone found, Contact: 8555988292. NT-326167

★I, AKITI NAGI REDDY, S/o. Akiti Chandra Reddy, (D.O.B. 15/07/1981), Resident of H.No. 2-20-3/H-44, Sri Nivas Heights, Adarshnagar, Uppal, Uppal Mandal, Medchal-Malkajgiri District, Telangana State. I have Lost My Passport bearing No. L8372637, while house shifting. If found, pls. Contact me on: 9849266194. NT-325888

★I, NARISETTY VIJAYA LAXMI, W/o. Narisetty Peddhi Raju. R/o. H.No. 12-5-27/2, Flat No. 502, Sai Imperial Apts., Vijayapuri Colony, Tarnaka, Secunderabad, Hyderabad-17, Telangana, have Lost Two Sale Agreements for Flat No. 206 & 207, D-Block, Wangapally & Two Original Cheques bearing No. 000062 (Rs. 22,25,000), Dt: 20-05-2024 & Cheque bearing No. 000063 (Rs. 22,25,000), Dt: 20-06-2024, IDFC First Bank, SR Nagar, Favour of M/s. Laxmi Nivasam Developers, Proprietor Rajendra Prasad Samundarpally, while travelling from My house to Nallakunta. If found, 9704707187. NT-97958

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

సికింద్రాబాద్: 9182777202 | అమీర్‌పేట్, మెహిదీపట్నం: 9182777126 | దిల్‌సుఖ్‌నగర్: 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక: 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్: 9182777204
L.B.నగర్, వనస్థలిపురం: 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్: 9182777205

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ) | Andhra | Corporation

వావిలాలపల్లి బ్రాంచ్: కరీంనగర్

ఫోన్: 0878 2222099, ఇమెయిల్: ubin0815837@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ కొరకు SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద

రుణగ్రహీత: **మెస్సర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫార్మ్** చిరునామా : సర్వే నం. 1388, 1389 మరియు 1408, మానకొండూర్ గ్రామం మరియు మండల్, కరీంనగర్ జిల్లా. 505001 మరియు దాని పార్ట్‌నర్స్, 1) **శ్రీ బండ వీరేషం** - మేనేజింగ్ పార్ట్‌నర్, 2) **శ్రీమతి బండ విజయ లక్ష్మీ** - పార్ట్‌నర్, 3) **శ్రీమతి తొడుపునూరి గీత** - పార్ట్‌నర్, 4) **శ్రీ తొడుపునూరి ఆశీష్ కుమార్** - పార్ట్‌నర్, 5) **శ్రీమతి మడప్ సమత మనోహర్ రావు** - పార్ట్‌నర్, 6) **శ్రీ గదర్ల నారాయణ రెడ్డి** - పార్ట్‌నర్, 7) **శ్రీమతి గంప నర్సవ్వ** - పార్ట్‌నర్, 8) **శ్రీమతి బొందుగుల కవిత** - పార్ట్‌నర్, 9) **శ్రీ గొద్దర ఉదయ్ కుమార్** - పార్ట్‌నర్, **హామీదారు: 1) శ్రీ బండ వీరేషం తండ్రి బండ లక్ష్మీనారాయణ,** చిరునామా: ఫ్లాట్ నం. 508, శాతవాహన రెసిడెన్సి కట్టరాంపూర్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, 505001. 2) **శ్రీమతి బండ విజయ లక్ష్మి భర్త వీరేషం,** చిరునామా: ఫ్లాట్ నం. 508, శాతవాహన రెసిడెన్సి కట్టరాంపూర్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, 505001. 3) **శ్రీమతి తొడుపునూరి గీత భర్త టి.సతీష్,** చిరునామా: ఫ్లాట్ నం. 402, వినెయార్డ్ వైట్‌లైన్ అపార్ట్‌మెంట్, డిఫెన్స్ కాలనీ నియర్ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ సికింద్రాబాద్, తెలంగాణ - 500047. 4) **శ్రీ తొడుపునూరి ఆశీష్ కుమార్ తండ్రి తొడుపునూరి రామాంజనేయులు,** చిరునామా1: ఇ.నెం. 9-5-201/1/A శివ నగర్, ప్రగతి నగర్, కరీంనగర్, తెలంగాణ - 505001. చిరునామా 2 : 8-7-168/1, HAL కాలనీ, RR నగర్ కాలనీ, VR స్వగృహ ఫుడ్స్ ఎదురుగా బోయిన్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500011. 5) **శ్రీమతి మడప్ సమత మనోహర్ రావు భర్త జి. వీర రఘునందన్ రావు,** చిరునామా 1: ఇ.నం. 1-17 గడి మహల్, మానకొండూర్, కరీంనగర్, తెలంగాణ - 505469. చిరునామా 2: రామ్మోహన్ రెసిడెన్సీ, స్ట్రీట్ నం. 8, కాకతీయహిల్స్, ఆర్‌చిడ్స్, ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్, తెలంగాణ, తెలంగాణ - 500081. 6) **శ్రీ గదర్ల నారాయణ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి,** చిరునామా : ఇ.నం. 3-7-283, వావిలాలపల్లి, కరీంనగర్, తెలంగాణ-505001. 7) **శ్రీమతి గంప నర్సవ్వ భర్త లక్ష్మీనారాయణ్,** చిరునామా : ఇ.నం. 3-5-210, అజ్మత్‌పురా, కరీంనగర్, తెలంగాణ-505001. 8) **శ్రీమతి బొందుగుల కవిత భర్త బి.హరికిషన్,** చిరునామా : ఇ.నం. 3-5-210, అజ్మత్‌పురా, కరీంనగర్, తెలంగాణ-505001. 9) **శ్రీ గొద్దర ఉదయ్ కుమార్ తండ్రి నారాయణ రెడ్డి,** చిరునామా: ఇ.నం 3-7-283, వావిలాలపల్లి, కరీంనగర్, బిసైడ్ ICICI బ్యాంక్ లేన్, కరీంనగర్, తెలంగాణ-505001. 10) **జి.వీర రామకృష్ణా రావు తండ్రి లేట్ మాధవ రావు** చిరునామా : ఇ.నం. 1-17, హనుమాన్ టెంపుల్ దగ్గర, మానకొండూర్ గ్రామం మరియు మండల్, కరీంనగర్ జిల్లా,- 505469. 11) **జి.వీర రఘునందన్ రావు తండ్రి లేట్ మాధవ రావు** చిరునామా 1: ఇ.నం. 1-17, హనుమాన్ టెంపుల్ దగ్గర, మానకొండూర్ గ్రామం మరియు మండల్, కరీంనగర్ జిల్లా,- 505469. చిరునామా 2: రామ్మోహన్ రెసిడెన్సీ, స్ట్రీట్ నం. 8, కాకతీయహిల్స్, ఆర్‌చిడ్స్, ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్, తెలంగాణ, తెలంగాణ - 500081. 12) **తొడుపునూరి సతీష్ కుమార్ తండ్రి తొడుపునూరి ఓంకారం** చిరునామా : ఫ్లాట్ నం. 402, వినెయార్డ్ వైట్‌లైన్ అపార్ట్‌మెంట్, డిఫెన్స్ కాలనీ నియర్ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ సికింద్రాబాద్, తెలంగాణ - 500047.

సర్/మేడమ్,

అసలు రుణం/సదుపాయం మరియు/లేదా వాయిదాలు/వడ్డీ లేదా రెండూ తిరిగి చెల్లింపులో మీరు విఫలమైనందున, మరియు/లేదా RBI నియమాలకు మించిన కాలానికి ఖాతా క్రమరహితంగా ఉన్నందున వావిలాలపల్లి బ్రాంచితో **మెసర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫామ్** పేరున గల మీ ఖాతాలు 29.06.2024న NPAగా వర్గీకరించబడినది మరియు మీరు సంయుక్తంగా మరియు విడివిడిగా దిగువ తెలిపిన విధంగా **29.06.2024** నాటికి రూ. **3,13,21,814.11 (మూడు కోట్ల పదమూడు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయల పదకొండు పైసలు మాత్రమే)** చెల్లించవల్సిందిగా మీకు తెలియజేయడమైనది.

సదుపాయం రకం	29.06.2024 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	బ్యాంక్‌చే భరించబడిన ఖర్చులు/ చార్జీలు	మొత్తం బకాయిలు
CC లిమిట్	రూ. 2,00,00,000.00	0	అసలు ప్రకారం	రూ. 2,00,00,000.00 + 01-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
టర్మ్ లోన్	రూ. 70,05,821.25	0	అసలు ప్రకారం	రూ. 70,05,821.25 + 01-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
UGECL	రూ. 4,51,171.71	0	అసలు ప్రకారం	రూ. 4,51,171.71 + 01-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
GCLE1	రూ. 38,64,821.15	0	అసలు ప్రకారం	రూ. 38,64,821.15 + 30-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
మొత్తం బకాయిలు				3,13,21,814.11 + చార్జీలు + వడ్డీ

పలుమార్లు మేము డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలోగల రుణ బకాయి నిమిత్తం ఏ విధమైన మొత్తాన్ని మీరు చెల్లించలేదు మరియు మీరు మీ బకాయిలను చెల్లించలేదు.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో వడ్డీ యొక్క కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతో పాటుగా రూ. **3,13,21,814.11** (**మూడు కోట్ల పదమూడు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయల పదకొండు పైసలు మాత్రమే**)ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని వినియోగించడం ద్వారా బ్యాంక్ పేరున మీ ద్వారా కల్పించబడిన దిగువ తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

ఆస్తుల వివరాలు

1. మెసర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫామ్‌కు సదరు ఆస్తిని లీజుకు ఇచ్చిన వారు శ్రీ గూడూరు వీరరఘునందన్ రావు తండ్రి స్వర్గీయ మాధవ రావు మరియు శ్రీ గూడూరు వీర రామకృష్ణా రావు తండ్రి స్వర్గీయ మాధవ రావు పేరున ఉమ్మడిగా గల, కరీంనగర్ జిల్లా, మానకొండూరు గ్రామం మరియు మండలం వద్ద గల, సర్వేనెం. 1388, 1389 మరియు 1408లో ఎక.3-37 గుంటలు విస్తీర్ణం భూమి మరియు మొత్తం పౌల్ట్రీ షెడ్లు, ఆస్తి సరిహద్దులు: తూర్పు: మానకొండూరు చెరువు, పడమర: ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: గూడూరు వీర రామకృష్ణ రావు మరియు ఇతరుల వ్యవసాయ భూమి మరియు వారి స్వంత దారి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి.
2. కరీంనగర్ జిల్లా, మానకొండూరు గ్రామం మరియు మండలం వద్ద గల, సర్వేనెం. 1388, 1389 మరియు 1408 వద్ద గల యూనిట్ మెసర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫామ్ యొక్క మొత్తం మెషినరీ, యూనిట్ గల ప్లాట్ సరిహద్దులు: తూర్పు: మానకొండూరు చెరువు, పడమర: ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: గూడూరు వీర రామకృష్ణా రావు మరియు ఇతరుల వ్యవసాయ భూమి మరియు వారి స్వంత దారి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి.
3. జి.నారాయణ రెడ్డి తండ్రి జి.గోపాల్ రెడ్డికి చెందిన, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్గిరి జిల్లా, అల్వాల్ మున్సిపాలిటి పరిధిలో, కౌకూర్ గ్రామం, సురభి ఎన్‌క్లేవ్ వద్ద గల, సర్వేనెం. 8, 37 మరియు 38లో, 260 చ.గజాలు లేదా 217.36 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం.31 (పార్ట్) కలిగిన డోర్ నెం.4-2-52/31/1 నివాస భవనం ఆస్తి, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.19 మరియు 20, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.31 పార్ట్,దక్షిణం: పొరుగువారి భూమి.
4. బండ విజయ లక్ష్మికి చెందిన, సబ్‌జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ పరిధిలో, సిటీ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ పరిధిలో, కరీంనగర్ సిటీ, కట్టరాంపూర్ లొకాలిటీ వద్ద గల, సర్వేనెం.889 మరియు 891లో ''శాతవాహన రెసిడెన్సీ''కి చెందిన, ఈ ఫ్లాట్‌లో ఏర్పాటుచేయబడిన సెల్లార్‌లో (60.00 చ.అ.) కార్ పార్కింగ్ ఏరియాకు అదనంగా, నాలుగవ అంతస్తులో ఆర్‌సిసి స్ట్రక్చర్, (కామన్ ఏరియాలు కలిపి), 1380 చ.అ. ప్లింత్ ఏరియా గల, మున్సిపల్ డోర్ నెం.8-2-461/51 కలిగిన, ఫ్లాట్‌నం.508, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ మరియు తర్వాత ఫ్లాట్ నెం.506, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్.
బిల్డింగ్ గల మొత్తం ప్లాట్ సరిహద్దులు: తూర్పు: 40 అ.వెడల్పు రోడ్ (స్టేడియం నుండి పి.జి కాలేజ్ రోడ్), పడమర: 20 అ.వెడల్పు రోడ్, దక్షిణం: కె.నారాయణ మరియు రాములు ఇల్లు.
5. టి.సతీష్ కుమార్ తండ్రి తొడుపునూరి ఓంకారం పేరున గల, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్గిరి మున్సిపాలిటి పరిధి, డిఫెన్స్‌కాలని వద్ద గల, సర్వే నెం.218/1 క్రింద, ఏర్పాటుచేయబడిన పార్కింగ్ ఏరియాలో కేటాయించబడిన కార్ పార్కింగ్ 100 అ.తో సహ, 700 చ.గజాలు లేదా 585.20 చ.మీటర్లు విస్తీర్ణపు మొత్తం భూమిలో 43.41 చ.గజాలు లేదా 36.29 చ.మీటర్లు అవిభాజ్య వాటాతో ఆవరణ నెం.లు 37-34 మరియు 37-35, ప్లాట్‌నం.లు 341 మరియు 343పై, ''వైట్ లైన్'' రెసిడెన్సియల్ కాంప్లెక్స్‌లో నాల్గవ అంతస్తులో సూపర్ బిల్టప్ ఏరియా 1405 చ.అ. కలిగిన, నివాస ఫ్లాట్ నెం.402 యావత్తు, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ మరియు కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ మరియు లిఫ్ట్. కాంప్లెక్స్ సరిహద్దులు: తూర్పు: ప్లాట్‌నెం.345, పడమర: ప్లాట్‌నెం.339, ఉత్తరం: ప్లాట్ నెం.లు 342 మరియు 344 దక్షిణం: 60 అ.వెడల్పు రోడ్ .

ఈ నోటీసు స్వీకరణ తర్వాత బ్యాంక్ యొక్క ముందస్తు రాతపూర్వక ఆమోదం లేకుండా నోటీసులో వివరించబడిన ఏవేని సెక్యూర్డ్ అసెట్లను అమ్మకం ద్వారా కానీ, లీజు ద్వారా కానీ లేదా ఇతర విధంగా కానీ మీరు బదిలీ చెయ్యరాదని మిమ్మల్ని కోరడమైనది.

సదరు చర్యలు చేపట్టు నిమిత్తం అయిన చార్జీలు, ఖర్చులు సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం ప్రొసీడ్స్ నుండి రాబట్టుకొనడం జరుగుతుంది మరియు అమ్మకం ప్రొసీడ్స్ ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి బకాయి వసూలు కానియెడల, మిగిలిన మొత్తం కొరకు అన్ని వ్యయాలు మరియు పరిణామాలన్నింటి కొరకు మిమ్మల్ని సంయుక్తంగా మరియు విడివిడిగా బాధ్యుల్ని చేస్తూ, న్యాయస్థానం సమక్షంలో మరియు/ లేదా డెట్ రికవరీ ట్రిబ్యునల్ సమక్షంలో మీపై తగిన చట్టబద్ధమైన చర్య చేపట్టడం జరుగుతుంది.

చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనల క్రింద, సెక్యూర్డ్ ఆస్తుల విక్రయం లేదా అసైన్‌మెంట్, లీజు రూపంలో బదిలీ చేయుట కొరకు ప్రైవేట్ ట్రీటీ లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరడం లేదా బహిరంగ వేలం కోసం, ప్రకటన ప్రచురణ తేదీకి ముందు ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే భరించబడిన ఖర్చులు మరియు చార్జీలు, వ్యయాలన్నింటితో కలుపుకొని బ్యాంక్ బకాయిలు చెల్లించుట ద్వారా మీకు విమోచన హక్కు లభిస్తుందని గమనించగలరు.

ఏదేని ఇతర చట్టం క్రింద లభ్యమయ్యే బ్యాంక్ యొక్క హక్కులకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినది.

తేది: 01.07.2024, ప్రదేశం: కరీంనగర్

(సతీష్ శుక్ల) చీఫ్ మేనేజర్ &అధీకృత అధికారి